



# వీళ్లు మారరు

- ఏసీబీ వలకు చిక్కిన ఇద్దరు అవినీతి అధికారులు
- ఖమ్మం జిల్లాలో వార్డు ఆఫీసర్, మెదక్ జిల్లాలో సర్కిల్ అసిస్టెంట్ ఇంజినీర్ ..
- లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం

04

అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 27, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :300 | పేజీలు :06

# గద్దర్‌కు అవార్డ్ ఎట్లిస్తం



- ఆయన భావజాలం ఎంటి ?
- బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి గుర్తింపా ?
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

06



# సర్కార్ ధాన్యం మాయం!

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పౌర సరఫరాల శాఖ పనితీరు తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ప్రధానంగా జిల్లాలోని రైస్ మిల్లులపై ఈ శాఖ పర్యవేక్షణ కొరవడినట్లు కనపడుతుంది. దీంతో ఈ జిల్లాలోని రైస్ మిల్లులకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న ధాన్యం మార్కెట్ కు తరలిపోతుంది. సర్కారు తమకు ఇచ్చిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొందరు ఎంచక్కా మార్కెట్ లో అమ్ము కొని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన రూ.కోట్ల ఖరీఫ్ ధాన్యాన్ని కూడా పలువురు రైస్ మిల్లర్లు మార్కెట్ లో విక్రయించి క్యాష్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామంలోని దుర్గాభవాని రైస్ మిల్లులో జరిగిన టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దుర్గాభవాని రైస్ మిల్లుకు ప్రభుత్వం గత సంవత్సరం సీఎంఆర్ కోసం కేటాయించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలు లేవనేది బయటపడింది. అయితే ఈ రైస్ మిల్లుకు ప్రభుత్వం గత ఏడాది కేటాయించిన ఖరీఫ్ ధాన్యంలో ఎంత విలువ చేసేది మాయమైందనే అంశాన్ని పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులు గానీ ప్రకటించకుండా దాటవేత ధోరణి ప్రదర్శిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలోని మరికొన్ని రైస్ మిల్లుల్లో కూడా గత సంవత్సరం సర్కార్ కేటాయించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలు లేవని సమాచారం. –అక్షరదర్బార్, భూపాలపల్లి

- సీఎంఆర్ కోసం రైస్ మిల్లులకు ప్రభుత్వం ధాన్యం కేటాయింపు
- దుర్గాభవాని మిల్లుకు గత ఏడాది కేటాయించిన ఖరీఫ్ ధాన్యం మార్కెట్ కు చేరిన వైనం
- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడిన వడ్ల అమ్మకం బాగోతం
- నిల్వల్లో తక్కువగా ఉందని అధికారుల అంగీకారం... కానీ దాటవేత ధోరణి
- మరికొన్ని రైస్ మిల్లుల్లోనూ సర్కారు ధాన్యం నిల్వలు నిల్
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరిస్థితి ఇది
- కలెక్టర్ దృష్టి సారిస్తే బయటపడనున్న సర్కారు ధాన్యం విక్రయ దందా

02

- ఇసుక మాఫియా ఇష్టారాజ్యం
- ఇక్కడంతా మా ఇష్టమేనని కాంట్రాక్టర్ల బింకం
- టీజీఎండీసీ కనుసన్నుల్లోనే ఇసుక దందా
- క్వారీ నాదే కాంటా నాదే అంటున్న కాంట్రాక్టర్
- క్వారీల్లో చక్రం తిప్పుతున్న ఓ రెడ్డిసాబ్
- ప్రశ్నించే వ్యవస్థను మేనేజ్ చేయడంలో దిట్ట

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో స్యాండ్ మాఫియా క్రమ క్రమంగా కోరలు చాస్తోంది. ప్రభుత్వ ఇసుక పాలసీ విధానాన్ని అవహేళన చేసేలా ఇక్కడి కాంట్రాక్టర్లు అక్రమార్జనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ నిబంధలను దర్జాగా పాతరేస్తూ అక్రమార్గంలో ఇసుకను అమ్ముకునేలా వినూత్న విధానాలకు రూపకల్పన చేస్తున్నారు. ఇదేంటని అడిగే వారే లేకపోవడంతో క్వారీల్లో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా కొనసాగుతుంది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రాజ్యమేలిందని కోడై కూసిన అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మేం అధికారంలోకి రాగానే కళ్లెం వేస్తామని చెప్పినా ఆ దిశగా చర్యలు తీసుకోవట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహదేవపూర్ మండలంలోని ఆయా క్వారీల్లో యథేచ్ఛగా ఓవర్ లోడ్,ఎక్స్ ట్రా బకెట్, లోడింగ్ ఛార్జీల పేరుతో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్ల మాఫియాకు తెరలేపినట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

- అక్షర దర్బార్, కాటారం

# కోరలు చాస్తున్న స్యాండ్ మాఫియా..!

06



# పైసల్ పడ్డయ్

- బ్యాంక్ ఖాతాల్లో రూ. 593 కోట్లు రైతు భరోసా నిధులు జమ
- ఎకరాలకు రూ. 6 వేల చొప్పున సర్కార్ సాయం
- డబ్బు జమైనట్లు రైతులకు మెసేజ్‌లు
- అన్నదాతల్లో హర్షం

02



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# సర్కార్ ధాన్యం మాయం!

- సీఎంఆర్ కోసం రైస్ మిల్లులకు ప్రభుత్వం ధాన్యం కేటాయింపు
- దుర్గాభవాని మిల్లుకు గత ఏడాది కేటాయించిన ఖరీఫ్ ధాన్యం మార్కెట్ కు చేరిన వైనం
- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో బయటపడిన వడ్ల అమ్మకం బాగోతం
- నిల్వల్లో తక్కువగా ఉందని అధికారుల అంగీకారం... కానీ దాటవేత ధోరణి
- మరికొన్ని రైస్ మిల్లులోనూ సర్కారు ధాన్యం నిల్వలు నిల్
- భూపాలపల్లి జిల్లాలో పరిస్థితి ఇది
- కలెక్టర్ దృష్టి సారిస్తే బయటపడనున్న సర్కారు ధాన్యం విక్రయ దందా

అక్షరదర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పౌర సరఫరాల శాఖ పనితీరు తీవ్ర విమర్శలకు తావిస్తుంది. ప్రధానంగా జిల్లాలోని రైస్ మిల్లులపై ఈ శాఖ పర్యవేక్షణ కొరవడినట్లు కనపడుతుంది. దీంతో ఈ జిల్లాలోని రైస్ మిల్లులకు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న ధాన్యం మార్కెట్ కు తరలిపోతుంది. సర్కారు తమకు ఇచ్చిన సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొందరు ఎంచక్కా మార్కెట్ లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన రూ.కోట్ల ఖరీఫ్ ధాన్యాన్ని కూడా పలువురు రైస్ మిల్లర్లు మార్కెట్ లో విక్రయించి క్యాష్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామంలోని దుర్గాభవాని రైస్ మిల్లులో జరిగిన టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దుర్గాభవాని రైస్ మిల్లుకు ప్రభుత్వం గత సంవత్సరం సీఎంఆర్ కోసం కేటాయించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలు లేవనేది బయటపడింది. అయితే ఈ రైస్ మిల్లుకు ప్రభుత్వం గత ఏడాది కేటాయించిన ఖరీఫ్ ధాన్యంలో ఎంత విలువ చేసేది మాయమైందనే అంశాన్ని పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులు గానీ ప్రకటించకుండా దాటవేత దోరణి ప్రదర్శిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలోని మరికొన్ని రైస్ మిల్లుల్లో కూడా గత సంవత్సరం సర్కార్ కేటాయించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలు లేవని సమాచారం.

### - 41 ఏసీకేల బియ్యం బకాయి

దుర్గాభవాని రైస్ మిల్లుకు ప్రభుత్వం గత ఏడాది ఖరీఫ్ ధాన్యాన్ని 2480 క్వింటాళ్లు కేటాయించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ రైస్ మిల్లర్ దీన్ని మిల్లింగ్ చేసి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ కింద 1662 క్వింటాళ్లు అంటే 57 ఏసీకేల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంది. ఇందులో దుర్గాభవాని రైస్ మిల్లర్ రైస్ మిల్లు నిర్వాహకులు కేవలం 458 క్వింటాళ్లు అంటే 16 ఏసీకేల బియ్యాన్ని మాత్రమే డెలివరీ చేశారు. ఇంకా 1203 క్వింటాళ్ల (41 ఏసీకేల) సీఎంఆర్ ను పౌరసరఫరాల సంస్థకు డెలివరీ చేయాల్సి ఉంది. అనూహ్యంగా 20 రోజుల క్రితం తమ కందిన సమాచారం మేరకు భూపాలపల్లి జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు బాగిర్థిపేటలోని దుర్గాభవాని రైస్ మిల్లుపై దాడి జరిపారు. ఈ మిల్లులో అక్రమంగా నిల్వ ఉన్న 450 క్వింటాళ్లకుపైగా పీడీఎస్ రైస్ ను పట్టుకున్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై, రెవెన్యూ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ పోలీసుల వెంట ఉన్నారు.

## - బయటపడిన బాగోతం -

దుర్గాభవానిలో రైస్ మిల్లులో జరిగిన టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో అక్రమ భాగోతం బయటపడింది. ఈ మిల్లులో నిల్వ ఉండాల్సిన 41 ఏసీకేలకు సంబంధించిన ప్రభుత్వ ధాన్యంలో చాలా తక్కువగా ఉందని అధికారుల పరిశీలనలో తేలినట్లు సమాచారం. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడితో ఈ మిల్లులో ధాన్యం నిల్వలపై ప్రభుత్వానికి నివేదిక పంపిన సివిల్ సప్లై అధికారులు బకాయి పడిన 41 ఏసీకేల బియ్యానికి సంబంధిరచిన ధాన్యం నిల్వల్లో వంద శాతం లేదని, తక్కువగా ఉందని చెప్తున్న పౌరసరఫరాల శాఖ, సంస్థ అధికారులు ఎంత తక్కువ ఉందనే విషయాన్ని ప్రకటించకపోవడంపై అనుమానాలు ముసురుకున్నాయి. నిఘా కొరవడం వల్లే రైస్ మిల్లర్ తనకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మిల్లు నుంచి బయటకు తరలించి విక్రయించేందుకు దారి తీసినట్లు తెలుస్తోంది. ధాన్యం నిల్వలు మాయమైనట్లు తేలిన తర్వాత కూడా సివిల్ సప్లై అధికారులు దాటవేత ధోరణి ప్రదర్శిస్తుండడం వల్ల సదరు రైస్ మిల్లర్ కు సహకరిస్తున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. దుర్గాభవాని రైస్ మిల్లులో సీఎంఆర్ కింద డెలివరీ చేయాల్సిన 41 ఏసీకేలకు సంబంధించిన ధాన్యంలో ఎంత నిలువ ఉందని 'అక్షరదర్బార్' సోమవారం సివిల్ సప్లై డీఎస్ఓను వివరణ కోరగా ఉండాల్సిన ధాన్యం నిల్వల్లో తక్కువగా ఉందని, రిపోర్ట్ చూసి చెప్పాల్సి ఉందని, తాను ఇతర పనిలో ఉన్నానని అన్నారు. ఎంత తక్కువ ఉందనే విషయాన్ని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కు తెలియజేసినట్లు చెప్పారు. దీనిపై సివిల్ సప్లై డీఎంను వివరణ కోరగా తాను హైదరాబాద్ ఆఫీసులో ఉన్నానని,'దుర్గాభవాని రైస్ మిల్లులో ఉండాల్సిన ధాన్యం నిల్వల్లో తక్కువగా ఉన్నట్లు పరిశీలనలో తేలిందని, ఎంత తక్కువగా ఉందనేది ఫైల్ చూసి చెప్పాల్సి ఉందని అన్నారు. రేపటి సంచికలో ధాన్యం కేటాయింపులు, రైస్ మిల్లుల్లో నిల్వలపై వివరాలు.

# కాళేశ్వరంలో ఆధిపత్యమే గెలిచిందా?

- కాళేశ్వరం ఈవో మారుతిపై బదిలీ వేటు
- నూతన ఈవోగా శనిగరం మహేష్
- వివాదాలు తగ్గుముఖం పట్టేనా


ఈవో శనిగరం మహేష్

అక్షర దర్బార్,కాటారం : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంపై చివరికి రాజకీయ ఆధిపత్యమే గెలిచిందనే చర్చలు కాళేశ్వరంలో జోరందుకున్నాయి.దేవస్థానంపై ఆధిపత్యం చెలాయించాలని చూసిన ఓ వర్గం నాయకులకు తీపి కబురు అందినట్లైందని కాళేశ్వరంలోని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.ఇందుకు ప్రధానమైన కారణం అందరూ అనుకున్నట్లుగానే కాళేశ్వరం ఈవో మారుతిపై బదిలీ వేటు పడడం.ఈనెల 20వ తేదీన స్వామి వారి గర్భగుడిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సింగర్ మధుప్రియ సాంగ్ షూట్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో స్పందించిన దేవదాయ శాఖ ఈవోపై బదిలీ చర్యలు తీసుకుంది.దీంతో ఇక మధుప్రియ సాంగ్ షూట్ ఘటనకు ఎండ్ కార్డ్ పడినట్లేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఈవో మారుతి స్థానంలో గతంలో ఇక్కడ పనిచేసిన గ్రూప్–1 అధికారి శనిగెల మహేష్ ను దేవాదాయ శాఖ నియమించింది.

### పొమ్మనలేక పొగబెట్టారా..?

కాళేశ్వరంలో ఈవో గా విధులు నిర్వర్తిస్తున్న మారుతిపై కొందరు రాజకీయ నాయకులు గుర్రుగా ఉన్నట్లుగా సమాచారం.ఆలయంలోని కార్యక్రమాల విషయంలో నాయకుల ఆదేశాలు తూచా పాటించాల్సింది ఉండగా అందుకు గత ఈవో ససేమిరా అనడంతోనే నాయకులు,ఈవో మధ్య వైరం ఏర్పడినట్లుగా సమాచారం. అంతేకాకుండా ప్రతిపక్ష నాయకులతో సన్నిహితంగా ఉండడం పట్ల కోపంగా ఉన్నారని తెలిసింది.ఈ క్రమంలో పొమ్మనకుండా పొగ పెట్టాలనుకున్న సదరు వర్గ రాజకీయ నాయకులు అదునుకోసం వేచి చూసినట్లుగా సమాచారం. దీంతో ఈనెల 20వ తేదీన గర్భగుడిలో మధుప్రియ సాంగ్ షూట్ ఘటన జరగడమే ఆలస్యమని వెంటనే దాన్ని మీడియాలో సదరు నాయకులు వైరల్ చేసినట్లుగా కాళేశ్వరంలో చర్చ జరుగుతుంది. సాంగ్ షూట్ జరిగే రోజున తాను కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారిలో శృంగేరి పీఠాధిపతులను ఆహ్వానించడానికి వెళ్లానని తనకు పరిసర ప్రాంతాల్లో మాత్రమే షూట్ చేసుకుంటామని చెప్పారని ఈవో మారుతి సైతం వివరణ ఇచ్చారు. అయితే ఆ ఘటనకు బాధ్యులుగా చేస్తూ అర్చకుడికి నోటీసులు సైతం ఇచ్చారు. దేవాదాయశాఖ ఈవోపై బదిలీ చర్యలు తీసుకున్నట్లుగా సమాచారం. మరి సింగర్ మధుప్రియపై ఎలాంటి చర్యలు తీసుకుంటారోనన్న కుతూహలం అందరిలో నెలకొంది.

### వివాదాలు తగ్గుముఖం పట్టేనా ..?

కాళేశ్వరుడి సన్నిధిలో కొన్ని నెలలుగా నెలకొంటున్న వరుస పరిణామాల విషయంలో ప్రజల నుండి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయంలో రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయని ఈ క్రమంలోనే ఎవరో ఒకరూ కావాలని ఏదో ఒక వివాదం రేపుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆలయంలోని అధికారులు,సిబ్బంది,అర్చకుల మధ్య సఖ్యత లేకపోవడం ఓ కారణం కాగా అధికార పార్టీకి చెందిన నాయకుల మధ్య వర్గ పోరుతో ఏదో ఒక వివాదం చెలరేగుతున్నట్లుగా చర్చించుకుంటున్నారు. ఎంతో ప్రాచుర్యత పొందిన కాళేశ్వరుడి సన్నిదిలో రాజకీయాలు తగవని ఇక ముగింపు చేయాల్సిన అవసరముందని అధికార పక్షానికి చెందిన అక్కడి పార్టీ లీడర్లే సోషల్ మీడియాలో స్టేటస్ లుగా పెట్టుకోవడం గమనార్హం.

# పైసల్ పడ్డయ్

- బ్యాంక్ ఖాతాల్లో రూ. 593 కోట్లు జమ
- ఎకరాలకు రూ. 6 వేల చొప్పున సర్కార్ సాయం

అక్షరదర్బార్, వరంగల్: రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా పథకం ప్రారంభమైంది. నిన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇవాళ ఉదయం నుంచి రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం జమవుతోంది. ఇవాళ 9,48,333 ఎకరాల భూమికి సంబంధించి 4,41,911 మంది అకౌంట్లలో 593 కోట్ల రూపాయలు జమయ్యాయి. ఇవాళ ఉదయం నుంచి డబ్బులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు తమ సెల్ ఫోన్ మెస్సేజ్ లు చెక్ చేసుకుంటూ గడిపారు. మధ్యాహ్నం నుంచి తమ ఖాతాల్లో నగదు జమ అవుతుండటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ గ్రామాల ఆధారంగా రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి.

# ప్రశంసా పత్రాలు



అక్షరదర్బార్,వరంగల్: రిపబ్లిక్ డేను పురస్కరించుకుని వరంగల్ లోని జెడ్ ఎమ్ ఎస్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలీ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో భవన్ కు స్థలం

### - జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హామీ

అక్షరదర్బార్, హనుమకొండ:తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. టీజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, ఆర్టీవో రమేష్ రాథోడ్, టీజీవో జిల్లా అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

- యాజమాన్యానికి నోటీసు ఇచ్చిన జేఏసీ
- హామీలను అమలు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్
- లేకపోతే ఫిబ్రవరి 9 నుంచి సమ్మెకు దిగుతామని అల్టిమేటం
- మొత్తం 21 డిమాండ్లు ప్రభుత్వం ముందుకు..



అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీలో మరో మారు సమ్మె సైరన్ మోగింది. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు హైదరాబాద్లోని బస్ భవన్‌లో ఆర్టీసీ జేఏసీ సహా పలు కార్మిక సంఘాలు సంస్థ ఎండీ సజ్జనార్‌కు సమ్మె నోటీసులను ఇచ్చాయి. మొత్తం 21 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 9న సమ్మెకు దిగుతామని సర్కార్‌కు అల్టిమేటం జారీచేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటీసులో పేర్కొన్నాయి. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2 పీఆర్‌సీలు అమలు చేయాలనే అంశం ప్రధాన డిమాండ్గా ఉంది. అలాగే సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ.2,700 కోట్లు వెంటనే చెల్లించాలని కూడా కోరుతున్నారు. వీటిని నెరవేర్చకుంటే సమ్మెకు దిగుతామని కార్మిక సంఘాలు నోటీసుల్లో పేర్కొన్నాయి.

## ప్రభుత్వంపై ఆగ్రహం

ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు భారీ ఎత్తున బస్ భవన్ వద్దకు రావడంతో పోలీసులను భారీ సంఖ్యలో మోహరించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆరోపించింది. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, నిర్వహణను ప్రైవేటు కంపెనీలు చేస్తున్నాయని జేఏసీ అసహనం వ్యక్తం చేసింది. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేసింది. ట్రేడ్ యూనియన్లకు ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్లను రద్దు చేసి, కార్మికులకు పనిగంటలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాల డిమాండ్ చేస్తున్నాయి.

# రేపు విద్యుత్ సరఫరా బంద్

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మహాదేవపూర్ కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని కుదురుపల్లి, ఎడపల్లి,మెట్టుపల్లి, బిర సాగర్ గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 133 కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు



విద్యార్థినికి ప్రశంసాపత్రం ఇస్తున్న పావనిరెడ్డి



అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

# చల్లా ధర్మారెడ్డి నివాళి..

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# మా పంటలను రక్షించండి

- పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన రైతులు
- పంటలను పరిశీలించిన ఎస్సై పవన్ కుమార్



పంట చేనును పరిశీలిస్తున్న ఎస్సై పవన్ కుమార్

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ఆరు కాలం కష్టపడి సాగు చేసుకుంటున్న తమ పంట చేలను పశువులు నాశనం చేస్తున్నాయని మండలంలోని ఎడపల్లి కుదిరిపల్లి శివారులోని రైతులు సోమవారం మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. ఇరు గ్రామాల ప్రజలు తమ పశువులను ఇష్టం వచ్చినట్లు పంటచేలపై వదిలి తమకు భారీ నష్టాన్ని కష్టాన్ని మిగిలుస్తున్నారని స్థానిక ఎస్సై కి రైతులు తమ మొర వినిపించారు. స్పందించిన ఎస్సై పవన్ కుమార్ పంట చేలను పరిశీలించారు. అనంతరం రైతులతో ఆయన మాట్లాడుతూ పశువుల యజమానులను పిలిపించి చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.

# ఉన్నత విద్యతోనే సమాజంలో గుర్తింపు

**బాలాజీ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ మెంబర్ పావని రెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : ఉన్నత విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని బాలాజీ విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ అంద్రు పావని రెడ్డి అన్నారు. సోమవారం బాలాజీ విద్యాసంస్థల్లోని ఇంజనీరింగ్ విభాగంలో ప్రథమ ర్యాంక్ సాధించిన వీరమల్ల అన్షును అభినందించి ప్రతిభ పురస్కారంతో పాటు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పావని రెడ్డి మాట్లాడుతూ.. బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హరిహరన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సలేంద్ర సురేష్, నారాయణ వివిధ విభాగాల హెచ్ఓడిలు ఫణింద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువకులకు స్టడీ మెటీరియల్ అందజేత

అక్షర దర్బార్, మహాదేవపూర్ : మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులకు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు సరైన స్టడీ మెటీరియల్ లేక పోటీ పరీక్షలకు దూరమవుతున్నారని, యువత తన దృష్టికి తీసుకురాగా వెంటనే స్టడీ మెటీరియల్ అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో యువకులు మాదరి రాజు, దేవేందర్, శ్రీకాంత్, శేఖర్ లు పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్ ను అందజేస్తున్న గోల్కొండ కిరణ్

# క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను సోమవారం జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి, జిల్లా ప్రజా పరిషత్ జయశంకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి, అదనపు బాధ్యతల అడిషనల్ కలెక్టర్ , విజయలక్ష్మి సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ అశోక్ కుమార్ , రెవెన్యూ డివిజనల్ అధికారి రవి , సంఘ జిల్లా అధ్యక్షులు రామక రవీందర్ ,ఉపాధ్యక్షులు దేవేందర్ ,కోశాధికారి రాజ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు శ్రీనివాసాచారి, పవనసూరి రిషిత ,కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.



దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# దున్నపోతుకు వినతి పత్రం అందజేత

అక్షర దర్బార్, శాయంపేట : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ ఆరోపించారు. మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని, దొంగ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అంబేద్కర్ కు నివాళులర్పించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారేపల్లి మోహన్, పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో డైరీ ఆవిష్కరణ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఐడీఓసీ కార్యాలయంలో సోమవారం గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీని జిల్లా కలెక్టర్ రాహుల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ సంఘ నాయకులు నరేష్, మధుసూదన్, సునీత, మల్హార్ నాయక్, కుమార స్వామి, శ్రీనాథ్, విజయభాస్కర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఆఫీసర్ గా అడిషనల్ కలెక్టర్

మర్యాదపూర్వకంగా కలిసిన కమిషనర్ సుష్మ

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపాలిటీ పాలకవర్గ పదవి కాలం ఈనెల 25న పూర్తి కావడంతో మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ గా హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఏ.వెంకట్ రెడ్డిని కలెక్టర్ నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయములో పరకాల మున్సిపల్ కమిషనర్ కె. సుష్మ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



స్పెషలాఫీసర్ కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మున్సిపల్ కమిషనర్ సుష్మ

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/రేగొండ : భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి, గాంధీనగర్, కొత్తపల్లి గ్రామాల్లో సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. రూ.386 లక్షలతో పలు అభివృద్ధి పనుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా నిజాంపల్లి గ్రామంలో నిజాంపల్లి నుండి గాంధీనగర్ వరకు రూ.240 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తపల్లి గ్రామంలో కొత్తపల్లి పీడబ్ల్యుడీ రోడ్డు నుండి గాంధీనగర్ వరకు రూ.146 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకయాల నరసయ్య, ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, మాజీ ఎంపిటీసీ పట్టెమ్ శంకర్, మాజీ ఉప సర్పంచ్ గండి తిరుపతి గౌడ్, గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ సూదన బోయిన ఓం ప్రకాష్ ఉమ్మడి మండల బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్, నాయకుడు సందెల మధుకర్, రవీందర్, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ రాజు గాంధీ నగర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామ కమిటీ అధ్యక్షుడు బైకానీ కుమారస్వామి, తోకల సురేందర్ రెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షుడు పొనుగోటి వీర బ్రహ్మం, జగ్గయ్యపేట మాజీ ఎంపీటీసీ దుగ్యాల సునీత నాగేశ్వర రావు, జిల్లా పెరిక సంఘం ప్రెసిడెంట్ సూరం రవీందర్, వావిలాల రమేష్, రేగొండ టౌన్ అధ్యక్షుడు బొల్లెపెల్లి చంద్రమౌళి, పుణ్ణం ప్రవీణ్, లాఖర్స్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ.

కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామంలో లక్కర్సు మొగిలి, కోనరావుపేట గ్రామంలో పాంచాల ప్రకాష్, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గజ్జెల్లి రాజలింగం, రేగొండ మండలం కొత్తపల్లి(బీ) గ్రామంలో కనుకుంట్ల సంపత్ రావు, గూడెపల్లి గ్రామంలో లింగంపల్లి రాఘవరావు, నిమ్మల రాధమ్మ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. కాగా, ఆయా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, అధైర్యపడొద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



లంచం తీసుకుంటూ పట్టుబడిన ప్రభుత్వ అధికారులు

# ఏసీబీ వలకు ఇద్దరు అవినీతి చేపలు

- ఖమ్మం జిల్లాలో వార్డు ఆఫీసర్, మెదక్ జిల్లాలో సర్కిల్ అసిస్టెంట్ ఇంజినీర్ ..
- లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వైనం

అక్షరదర్బార్, వరంగల్: ఏసీబీ ఎన్ని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అవినీతి అధికారుల్లో మార్పు రావడంలేదు. రాష్ట్రంలో ఏదో ఓచోట ప్రతి రోజు అవినీతి నిరోధక శాఖ వలకు చిక్కుతున్నా పంథా మారడంలేదు. దొరికిన వారి ఆగడాలు చూస్తేంటే కార్యాలయాల్లో అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా రెండు వేర్వేరు ఘటనల్లో లంచం తీసుకుంటూ ఇద్దరు ఏసీబీకి పట్టుబడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలోని 32వ వార్డు ఆఫీసర్ నల్లాని వినోద్ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు మంజూరు కోసం దరఖాస్తుదారు నుంచి రూ. 2,500 డిమాండ్ చేయగా, బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో ఇవాళ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. ఇక మెదక్ జిల్లా మనోహర ాబాద్ మండలం కాళ్లకల్ సర్కిల్ అసిస్టెంట్ ఇంజినీర్ సీహెచ్ కృష్ణ రూ. 20 వేలు లంచం పుచ్చుకుంటూ ఏబీబీకి చిక్కాడు. కేటగిరీ 3 విద్యుత్ సరఫరా కోసం రూ. 30 వేలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు అవినీతి నిరోధకశాఖ అధికారులను ఆశ్రయించాడు. సోమవారం లంచం తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు.

## ఆర్థిక సాయం అందజేత

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ఎండి అబేధ గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స తీసుకోగా విషయం తెలుసుకున్న తనతోపాటు చదువుకున్న పదో తరగతి మిత్రులు 2003-04 ఉపాధ్యాయులు కలిసి రూ.18,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల కాలంగా అప్పటి మిత్రులం ఉపాధ్యాయులు కలిసి ఒక వాట్సాప్ వేదిక ద్వారా మంచి చెడులను గ్రూపులో తెలియపరిస్తే అందుకు అనుగుణంగా మిగతా మిత్రులు ఉపాధ్యాయులు స్పందిస్తూ వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రశాంత్ కర్ణాకర్ రాజు పునేష్ నాగేశ్వరరావు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న పదో తరగతి మిత్రులు

## బాధ్యతలు స్వీకరించిన పింకేష్ కుమార్

అక్షరదర్బార్, జనగామ : జనగామ మున్సిపాలిటీ ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 26తో పాలకమండలి పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల అదనపు బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనగామ పురపాలిక ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కమిషనర్, పురపాలిక ప్రత్యేకాధికారిని సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వ పాల్గొన్నారు.

## రూ.10 వేలు జరిమానా

- చెట్టు నరికినందుకు ఫెనాల్టీ..
- అనుమతి లేదంటూ జీడబ్ల్యూఎంసీ



అక్షరదర్బార్, వరంగల్: అనుమతి లేకుండా గ్రేటర్ వరంగల్ 30వ డివిజన్ బాలసముద్రం సైకిల్ పార్క్ యందు తబూబియా రోసియా చెట్టు కొట్టివేసిన వ్యక్తికి కమిషనర్ ఆదేశాల మేరకు రూ.10 వేలు జరిమానా విధించినట్లు హార్టికల్చర్ అధికారి రమేష్ తెలిపారు. బల్దియా పరిధిలో చెట్లను నరకాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరని, ఎలాంటి అనుమతులు లేకుండా చెట్లను కొట్టివేస్తే ఫెనాల్టీ తప్పదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని, మున్సిపల్ చట్టం-2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్లు అశ్విని, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణకు పద్మశ్రీ రావడం
# మాదిగ జాతికి గర్వకారణం..

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ

అక్షర దర్బార్, కాటారం :కేంద్ర అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వరించడం యావత్తు మాదిగ జాతికే గర్వకారణమని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మార్పిఎస్ శ్రేణులు, మాదిగ సోదరులు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కులం పేరు చెబితేనే సిగ్గుగా భావించే పరిస్థితి నుండీ నేను మాదిగను అని గర్వంగా చెప్పుకునేలా చేసిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కిందని కొనియాడారు. తెలంగాణలో ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7న నిర్వహించే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమానికై మండలంలోని మాదిగ జాతి ప్రజానీకం తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వర్కింగ్ గద్దల మహేష్,ఉపాధ్యక్షుడు చీపెల్లి చిన్ని,కడారి విక్రం, రామిళ్ల కిరణ్,కోటపర్తి శ్రీనివాస్,కొండయ్య, రాజేంద్ర ప్రసాద్, రామిళ్ల రాజు,సునీల్, సమ్మయ్య, స్వామి, బొడ్డు పోశయ్య,పొట్ట రమేష్,బాపు పాల్గొన్నారు.



పటాకులు పేల్చుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# భర్తను హత్య చేయించిన భార్య

*** ప్రియుడు మరో ముగ్గురితో కలిసి దారుణం**

*** పోలీసుల అదుపులో నలుగురు నిందితులు**

అక్షరదర్బార్, సంగారెడ్డి : వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భావించిన భార్య కట్టుకున్న భర్తను కడతేర్చింది. ప్రియుడు సహా మరో ముగ్గురితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. నలుగురు నిందితులను పోలీసులు ఇవాళ అరెస్ట్ చేశారు. మూడురోజుల క్రితం తన భర్త అదృశ్యం అయ్యాడని మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పానూర్ గ్రామ శివారులో మృత దేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడు కామారెడ్డి జిల్లా బిక్కునూర్ మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన మాలే నారాయణ (45)గా గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆదిత్య సూపర్ మార్ట్ ప్రారంభం

**ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి**

అక్షర దర్బార్, నర్సంపేట: పట్టణానికి చెందిన మల్లంపల్లి రోడ్డులో నూతనగా ఏర్పాటు చేసిన ఆదిత్య సూపర్ మార్ట్ ను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆదిత్య సూపర్ మార్ట్ యాజమాన్యం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు,.

**మృతుడి కుటుంబానికి పరామర్శ..**

మండలంలోని లక్నేపల్లి పరిధి మఠ్రినర్సయ్యపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గాదం రాజకుమార్ తండ్రి గాదం రాజాలు అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామానికి చేరుకుని మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గం కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, గ్రామ అధ్యక్షుడు ఐలోని అశోక్, విక్రమ్ వేణు, వెంకన్న, రాజు, సాంబరాజు ఉన్నారు.

# దీ సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నిక

**అధ్యక్షుడిగా సెగ్గం సిద్ధూ నియామకం**



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ది సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరిగాయి అసోసియేషన్ అధ్యక్షులుగా సెగ్గం సిద్దు, ఉపాధ్యక్షులుగా కోల రాజమల్లు,ప్రధాన కార్యదర్శిగా కెక్కర్ల శ్రీనువాస్,సహాయ కార్యదర్శిగా చాగర్ల రమేష్, కోశాధికారిగా ఎల్. మధుసూదన్ కార్యవర్గ సభ్యులుగా కె.సాంబశివ రావు ,,పెరుమాండ్ల చంద్రమౌళి ,గండి శ్రీనివాస్ ,మంగలపెల్లి తిరుపతి ఎన్నికయ్యారు.

# బస్టాండ్‌లో ఎమ్మెల్యే భర్త బర్త్ డే..

- కాంగ్రెస్ నేతల అత్యుత్సాహం
- బస్సుల కోసం రోడ్డుపై ప్రయాణికుల అవస్థలు
- యశస్వినిరెడ్డి తీరుపై అసహనం
- రాయపర్తి మండలకేంద్రంలో ఘటన



రాయపర్తి బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

అక్షరదర్బార్, తొర్రూరు: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే యశస్విని భర్త రాజారామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఏకంగా బస్టాండ్ ఆవరణలోనే నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ఎమ్మెల్యే యశస్విని భర్త రాజారామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పాలకుర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈక్రమంలోనే కొందరు నేతలు అత్యుత్సాహంతో రాయపర్తి మండలకేం ద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలోనే కేక్ కట్ చేశారు. బస్టాండ్ నిండా వాహనాలు పార్క్ చేయడంతో బస్టాండ్‌లోకి వచ్చేందుకు ప్లేస్ లేకపోవడంతో ఆగకుండానే బస్సులు వెళ్లిపోయాయి. దీంతో ఎండలోనే రోడ్డుపైనే నిలబడి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే భర్త బర్త్ డే అయితే మమ్మల్నెందుకు ఇబ్బందులకు గురి చేయాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఈ అంశం హాట్ టాఫిక్‌గా మారింది.

# న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు..

**-పరకాల రూరల్ సీఐ రంజిత్ కుమార్**



మాట్లాడుతున్న సీఐ రంజిత్ కుమార్

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని గట్లకానపర్తి గ్రామంలో ఆదివారం రోజున ప్రభుత్వం నిర్వహించిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో బొమ్మకంటి ప్రశాంత్ అనే వ్యక్తి మద్యం మత్తులో గుడ్లతోని ఫ్లెక్సీ మీద దాడి చేయడం జరిగిందని అతడిపై అరెస్టు చేసి కేసు నమోదు చేసి పరకాల కోర్ట్ నందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సహించేది లేదని చట్టం పరిధిలో కఠిన చర్యలు ఉంటాయని సిఐ రంజిత్ కుమార్ అన్నారు. మండల ప్రజలందరికీ విజ్ఞప్తి ఏంటంటే ప్రభుత్వ ప్రోగ్రాం జరిగినప్పుడు ఎలాంటి న్యూసెన్స్ చేసిన దాడులు చేసిన ప్రభుత్వ అధికారులను అడ్డుకున్న అడ్డుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని సీఐ రంజిత్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# పాఠశాలకు విరాళం అందజేత



అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో స్టేజీ నిర్మాణం కోసం అమ్మాపురం నవయుగ యూత్ అధ్యక్షుడు మార్క శ్రీనివాస్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి రూ.10వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...సొంత గ్రామంలోని పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో తన వంతు సహాయం చేశానని తెలిపారు. కార్యక్రమంలో శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ మేయర్ పై అవిశ్వాసం

- 35 మంది కార్పొరేటర్ల సంతకాలు సేకరించిన బీఆర్ఎస్
- రేపు నగర పాలక సంస్థ చివరి సమావేశం

అక్షరదర్బార్, కరీంనగర్: కరీంనగర్ కార్పొరేషన్‌లో నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రేపు నగరపాలక సంస్థ చివరి సమావేశం నిర్వహించనుండగా మేయర్‌పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. గులాబీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన మేయర్ సునీల్‌రావుపై అవిశ్వాసానికి 35 మంది కార్పొరేటర్ల సంతకాలు సేకరించింది. చివరి మీటింగ్ సునీల్‌రావు అధ్యక్షతన జరగకుండా చెక్ పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఈమేరకు డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్ఎస్ కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేయడం హాట్ టాపిక్‌గా మారింది.

# పదవులు శాశ్వతం కాదు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే గండ్ర
- పదవీ విరమణ పొందిన కౌన్సిల్ సభ్యులను సన్మానం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :పదవులు ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజల్లో మనకు పేరు మాత్రమే శాశ్వతం అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం పదవీ విరమణ పొందుతున్న భూపాలపల్లి పురపాలక సంఘం సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ మనం చేసే పని పది మందికి మంచి చేసేలా ఉండాలి కానీ పది మంది ఇబ్బంది పడేలా ఉండకూడదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో నిబద్ధతతో పని చేశామని ఎమ్మెల్యేగా తన హయాంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీరు ఇచ్చిన సంతృప్తి నాకు కేసీఆర్ నాయకత్వంలో కలిగిందని అన్నారు. అభివృద్ధి అంటే శంకుస్థాపనల రాళ్ళు వేసి తృప్తి చెందడం కాదు, ఆ పని పూర్తి అయి ప్రజలకి ఉపయోగపడినప్పుడే దానికి సరియైన సార్ధకత దొరుకుతుందని అన్నారు. దేవుడి పేరు చెప్పి ఒక్క రూపాయి తిన్నా అని నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే గండ్ర స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా తనకు, బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్న ప్రతి ఒక్క కౌన్సిలర్ కి ధన్యవాదాలు తెలిపారు.

సోమవారం
27.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# గద్దర్ కు 'పద్మ' అవార్డ్ ఎట్లిస్తం?

- ఆయన భావజాలం ఎంటి ?
- బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి గుర్తింపా ?
- కేంద్రమంత్రి బండి సంజయ్



అక్షరదర్బార్, హైదరాబాద్: 'గద్దర్‌కి పద్మ అవార్డు ఎలా ఇస్తాం..? ఆయన భావజాలం ఎంటి ? పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికే ఇస్తాం. బీజేపీ కార్య కర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం..? బరాబర్ గద్దర్‌కు ఇవ్వం. అని కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ నుంచి డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మందకృష్ణకు పద్మశ్రీ పుర స్కారాలు దక్కగా.. పద్మ అవార్డుల జాబితాలో అర్హులకే అవార్డులు వచ్చాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుందని చెప్పారు. ఏ పేరు పడితే ఆ పేరు పంపితే పద్మ అవార్డులు ఇవ్వరని హాట్‌కా మెంట్స్ చేశారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాము గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు, చుక్కా రామయ్య, అందెశ్రీ పేర్లు సిఫార్సు చేసినా పట్టించు కోలేదని మండిపడ్డారు. ఏపీకి 5 అవార్డులు ఇచ్చారని... తెలంగాణకు నాలుగైనా ఇవ్వాల్సి ఉందని అన్నారు. పద్మ అవార్డుల విషయంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాస్తానని తెలిపారు. కాగా, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

# ఇద్దరు మహిళలతో సహా ఏడుగురి అరెస్ట్

- పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ దాడి
- రూ.35,750 నగదుతోపాటు 5 మొబైల్ ఫోన్లు, ప్లే కార్డ్స్ స్వాధీనం
- మిల్స్ కాలనీ పీఎస్ పరిధిలో ఘటన



అక్షరదర్బార్, వరంగల్: మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎల్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.35,750 నగద ుతోపాటు 5 మొబైల్ ఫోన్లు, ప్లే కార్డ్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తుతోపాటు నిందితులను తదుపరి చర్యల కోసం మిల్స్‌కాలనీ పోలీసు లకు అప్పగించిటన్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. అరెస్టయిన వారిలో రాయపురం రమేష్ (కొండ పర్తి), మైసా ప్రభాకర్ (సాకరాసికుంట), పల్లకొండ రమేష్ (హన్మకొండ), నాకాటి సునీల్ (కరీమాబాద్), జాతోత్ సంతోష్ ( కరీమాబాద్), కంపా స్వరూప (కరీ మాబాద్), దేవర రాజ్యలక్ష్మి (కరీమాబాద్) ఉన్నారు.



## కోరలు చాస్తున్న

# స్యాండ్ మాఫియా..!

- ఇసుక మాఫియా ఇష్టారాజ్యం
- ఇక్కడంతా మా ఇష్టమేనని కాంట్రాక్టర్ల భీంకం
- టీజీఎండీసీ కనుసన్నుల్లోనే ఇసుక దందా
- క్వారీ నాదే కాంటా నాదే అంటున్న కాంట్రాక్టర్
- క్వారీల్లో చక్రం తిప్పుతున్న ఓ రెడ్డిసాబ్
- ప్రశ్నించే వ్యవస్థను మేనేజ్ చేయడంలో దిట్ట

**అక్షర దర్బార్, కాటారం :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో స్యాండ్ మాఫియా క్రమ క్రమంగా కోరలు చాస్తోంది. ప్రభుత్వ ఇసుక పాలసీ విధానాన్ని అవహేళన చేసేలా ఇక్కడి కాంట్రాక్టర్లు అక్రమార్జనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ నిబంధలను దర్జాగా పాతరేస్తూ అక్రమార్గంలో ఇసుకను అమ్ముకునేలా వినూత్న విధానాలకు రూపకల్పన చేస్తున్నారు. ఇదేంటని అడిగేవారే లేకపోవడంతో క్వారీల్లో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా కొనసాగుతుంది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రాజ్యమేలిందని కోడై కూసిన అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మేం అధికారంలోకి రాగానే కళ్లెం వేస్తామని చెప్పినా ఆ దిశగా చర్యలు తీసుకోవట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మహదేవపూర్ మండలంలోని ఆయా క్వారీల్లో యథేచ్ఛగా ఓవర్ లోడ్,ఎక్స్ ట్రా బకెట్, లోడింగ్ ఛార్జీల పేరుతో కాంట్రాక్టర్లు అక్రమ వసూళ్ల మాఫియాకు తెరలేపినట్లుగా ఆరోపణలు గుప్పుమంటున్నాయి.పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై పలు రకాల అనుమానాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.దీన్ని ఇసుక మాఫియా ను అడ్డుకట్ట వేయకపోతే గత ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వం అప్రతిష్ఠ పాలుకావడం ఖాయమనే భావనలు అందరిలో మెదలాడుతున్నాయి.

### ఆజ్యం పోస్తుందే టీజీఎండీసీ...?

ప్రభుత్వ ఇసుక పాలసీ విధానాన్ని అమలు జరిగేలా చూడాల్సిన టీజీఎండీసీ అధికారులు ఇక్కడంతా మాకు మామూళ్లేనని ఈ ప్రాంతంలో ఆ నిబంధనలు చెల్లదన్న ట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మహదేవపూర్ మండలంలో ఏర్పాటైన ఇసుక క్వారీల్లో ఇసుక మాఫియాకు టీజీఎండీసీనే ఆజ్యం పోస్తున్నట్లుగా ప్రచారం జోరుగా జరుగుతుంది. ఆయా క్వారీల్లో ఇసుక మాఫియా టీజీఎండీసీ అధికారుల కనుసన్నల్లోనే పెట్రేగి పోతుందని కాంట్రాక్టర్లు ఇచ్చే షేర్లకు అధికారులు సలాం కొడుతున్నారనే విమర్శలు బహిరంగంగానే విని పిస్తున్నాయి. ఓ వైపు ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ ఆయా క్వారీల కాంట్రాక్టర్లు ఇష్టమొచ్చినట్లుగా ఇసుకను తరలిస్తుండగా మరోవైపు టీజీఎండీసీ అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంలో ఎలాంటి ఆంతర్యమేముం టుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎక్స్ ట్రా బకెట్,లో డింగ్ ఛార్జ్ దందా వీరి కళ్లముందే జరుగుతున్నప్పటికినీ కళ్లు లేని కబోదుల్లా ప్రవర్తిస్తున్నారనే వాదనలు జోరం దుకుంటున్నాయి. కాగా అక్రమ వసూళ్ల డబ్బుల్లో నుండి పర్సంటేజి రూపంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికా రికి చేరుతుందన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇంతలా కాంట్రాక్టర్లు, టీజీఎండీసీ అధికారులు,సిబ్బంది పరస్పర సహకారంతో ఇసుక మాఫియాకు పురుడుపో స్తుండగా ఇక అడ్డుకట్ట వేసేవారే లేరా అంటూ ప్రభుత్వంపై విమర్శలు కురిపిస్తున్నారు.

### క్వారీ నాదే.. కాంటా నాదే

మహదేవపూర్ మండలంలో కొన్ని రోజుల క్రితమే ఏర్పాటైన ఓ క్వారీ కాంట్రాక్టర్ క్వారీ నాదే..కాంటా నాదేనని జులూం ప్రదర్శిస్తున్నాడు.ఆ క్వారీలో ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో వందల సంఖ్యలో లారీలు వస్తుండగా సదరు కాంట్రాక్టర్ ఆ క్వారీ నుండి వచ్చే ఆదాయం చాలదనుకున్నాడో ఏమో కొత్త దందాకు తెరలేపాడు. ఈ క్రమంలో క్వారీ పరిసర ప్రాంతంలోనే సొంతంగా ధర్మ కాంటాను ఏర్పాటుచేసుకుని లోడింగ్ ఛార్జ్, ఎక్స్ ట్రా బకెట్ తో పాటు ధర్మ కాంటా డబ్బులు సైతం ముందుగానే తీసుకుంటున్నాడు.అంతేకాకుండా ఆ క్వారీలో రూ.10 వేలు చెల్లిస్తే ఎక్స్ ట్రా బకెట్లతో లారీని ఫుల్ లోడ్ చేసి పంపిస్తాడనే ఆరోపణలున్నాయి. అయితే ఆ క్వారీ ప్రాంతంలో వేరే వ్యక్తులు కాంటా ఏర్పాటు చేసుకోని వ్వకుండా ఆ క్వారీ పేరుగల గ్రామానికి చెందిన కొందరి వ్యక్తులను అదుపులో పెట్టుకుని రాజకీయం చేస్తున్నట్లుగా తెలుస్తుంది. అంతేకాకుండా కాంట్రాక్టర్ కొందరు అధికారులు సహకరిస్తున్నట్లుగా సమాచారం.

### చక్రం తిప్పుతున్న రెడ్డి సాబ్

మహదేవపూర్ మండలంలో నడుస్తున్న ఇసుక రీచుల్లో ఓ రెడ్డి సాబ్ చక్రం తిప్పుతున్నాడు.ప్రశ్నించే ఎంతటి వ్యవస్థనైనా సరే మేనేజ్ చేయడంలో ఆ రెడ్డిసాబ్ దిట్ట.గత కొన్నేళ్లుగా ఇసుక వ్యాపారాన్ని దగ్గరుండి చూస్తున్న సదరు రెడ్డి సాబ్ క్వారీలను అంతా తానై నడి పిస్తాడనే పేరుంది. ఇసుక క్వారీల కాంట్రాక్టర్లను ఒక్క దగ్గరికి చేర్చడం, వెంటనే వారిని సిండికేట్గా మార్చి క్వారీలను మెయింటేన్ చేయడం ఇతగాడికి వెన్నెతో పెట్టిన విద్యనట. ఈనేపథ్యంలోనే తను మెయింటేన్ చేస్తున్న క్వారీని పక్కనే ఉన్న మరో క్వారీలో కలిపి సిండికేట్ చేయగా ఇప్పుడు ఆ క్వారీకి మంచి డిమాండ్ ఉన్నట్లుగా తెలుస్తోంది.ఇలా క్వారీల్లోని అవినీతిని ప్రశ్నించే ఎంత పెద్ద వ్యవస్థనైనా క్షణాల్లో సెటిల్ చేస్తూ రెడ్డిసాబ్ తన చరిష్మాను చాటుకుంటుండగా మిన్నకుం డిపోవడం సంబంధిత అధికారులకి మామూలేనట. ఒక్కో వ్యవస్థకు ఒక్కో రేట్ ఫిక్స్ చేస్తున్న ఈ రెడ్డిసాబ్ వ్యవస్థలో ఇన్వాల్వ్ కాని పేర్ల మీదుగా డబ్బులు తీసుకుని జేబులు నింపుకుంటాడన్న పేరు సైతం ఉంది.

# సమస్యలు పరిష్కరించండి

- కాజీపేటలోబస్ స్టేషన్ నిర్మాణానికి సహకరించాలి
- రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలి
- రైల్వే జీఎంకు ఎమ్మెల్యేలు, ఎంపీ వినతి

అక్షరదర్బార్, కాజీపేట: కాజీపేటలో బస్ స్టాండ్ నిర్మా ణంతోపాటు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేలు, ఎంపీ కోరారు. ఈమేరకు వరంగల్ ఎంపీ కడియం కావ్య, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సికింద్రా బాద్ రైల్వే భవన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్, డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్ళాలంటే కాజీపేట మీదుగా వెళ్లాల్సి ఉంటుందని ప్రజా రవాణా దృష్ట్యా ప్రజలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాజీపేట ప్రధాన రహదారి వెంట ఉన్న రైల్వే స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం నూతన బస్ స్టేషన్ నిర్మాణానికి సిద్ధంగా



వినతిపత్రం ఇస్తున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు

ఉందని తెలియజేశారు. కాజీపేట ప్రజల కోరిక రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. పై అంశలపై జీఎం సానుకూలంగా స్పందించారు.